

2లో

## ప్రజల ప్రభుత్వం రావాలంటే.. కాంగ్రెస్ గెలవాలి

**పరకాల నియోజకవర్గ ఇంచార్జి ఇనగాల వెంకట్రాం రెడ్డి**


# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 120 మంగళవారం | 07 నవంబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5






# మారుతున్న కండువాలు

## ఉదయం ఒక పార్టీ.. సాయంత్రం మరో పార్టీలో

**జంపింగ్ జపాంగ్‌లతో అయోమయం**

**బెదిరింపులతో కొందరు.. పైసలకోసం మరికొందరు పార్టీ మారుతున్న వైనం**

**కాంగ్రెస్‌లో చేరిన కొందరికి టికెట్లు**

**బీఆర్ఎస్‌లో చేరిన వారికి మొండి చెయ్యే..**

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల వేళ చిత్ర విచిత్రాలు చోటుచేసుకుంటున్నాయి. ఉదయం ఒక పార్టీ కండువా కప్పుకున్న నేతలు సాయంత్రం కల్లా ఆపార్టీలో ఉంటాడనే నమ్మకం లేకుండాపోయింది. వీరి తీరు ప్రధాన పార్టీలకు తలనొప్పిగా మారింది. ఎమ్మెల్యే టికెట్ ఆశించి భంగపడిన పలువురు తమ చొక్కా మార్చినంత ఈజీగా పార్టీ మారుతున్నారు. అయితే నాయకులు తమ స్వలాభం కోసం పార్టీ మారితే కొందరు కార్యకర్తలు ఆయన వెంటే వెళ్లేందుకు ఇష్టపడుతుండగా, మరి కొందరు మాత్రం పార్టీ మారేందుకు సుముఖత వ్యక్తం చేయడం లేదు. దీంతో వీరు ఏ పార్టీలో ఉన్నారో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. కాగా గత కొంత కాలంగా బీజేపీలో చేరేందుకు సుముఖత వ్యక్తం చేసిన వారు ట్రెండ్ మారడంతో చివరి క్షణంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారు. విచిత్రమేమంటే ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన కొందరికి టిక్కెట్లు దక్కాయి. కానీ బీఆర్ఎస్‌లో చేరినవారంతా కేవలం కక్షతో చేరిన వారే కావడంతో వారిలో ఏ ఒక్కరికి కూడా టిక్కెట్ దక్కలేదు. వీరంతా రేపటి ఎన్నికల్లో ఎంతమేరకు ప్రభావం చూపుతారన్నది చూడాలి. ఇకపోతే కమ్యూనిస్టులు ఏ ఎండకాగొడుగు పడుతూ తమ రియాల్టీని కోల్పోతున్నారు.

- వరంగల్ వాయిస్ ప్రతినిధి

వివరాలు 2లో..



### రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే..

## కేసీఆర్ మళ్లీ రావాలి

**అభివృద్ధి చేస్తున్న పార్టీని ఆదరించండి**

**కాంగ్రెస్‌ను నమ్మితే కల్లోలమే**

**ఎమ్మెల్యే, వరంగల్ తూర్పు బీఆర్ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే..కేసీఆర్ మళ్ళీ రావాలని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్ అన్నారు. కాంగ్రెస్ నాయకులు అధికారదాహంతో తహతహలాడుతూ అడ్డదారుల్లో అధికారంలోకి రావాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు.

**మిగతా 2లో..**







2లో..

## నామినేషన్ వేసిన.. రావు పద్మ, కాళీ ప్రసాద్ రావు

# మారుతున్న కండువాలు



**ఉదయం ఒక పార్టీ.. సాయంత్రం మరో పార్టీలో**

**జంపింగ్ జపాంగ్‌లతో అయోమయం**

**బెదిరింపులతో కొందరు.. పైసలకోసం మరికొందరు పార్టీ మారుతున్న వైనం**

**కాంగ్రెస్ లో చేరిన కొందరికి టికెట్లు**

**బీఆర్ఎస్‌లో చేరిన వారికి మొండి చెయ్యే..**

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్నకొద్దీ ఎవరు ఎటువైపో అన్నది మెల్లగా స్పష్టం అవుతోంది. అయితే విజయం ఎవరిదన్నది మాత్రం ఇప్పుడే చెప్పలేకున్నా..అందరినీ ఆనందోడిలికల్లో ముంచేస్తోంది. ఎన్నికల ముందు సర్వసాధారణంగా అటువారు ఇటు..ఇటువారు అటు మారిపోతుంటారు. ఈ ఎన్నికల ముందు కూడా అలాంటి చిత్రాలు ఎన్నో చూశాం. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను నమ్ముకున్న పలువురు ఆయా పార్టీలో చేరారు. విచిత్రమేమంటే ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన పలువురికి టిక్కెట్లు దక్కాయి. కానీ బిఆర్ఎస్‌లో చేరినవారంతా కేవలం కక్షతో చేరిన వారే కావడంతో వారిలో ఏ ఒక్కరికి కూడా టిక్కెట్ దక్కలేదు. వీరంతా రేపటి ఎన్నికల్లో ఎంతమేరకు ప్రభావం చూపుతారన్నది చూడాలి. ఇకపోతే కమ్యూనిస్టులు ఏ ఎండకాగొడుగు పట్టే తత్వాన్ని పట్టుకున్నారు. గతంలో మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా కేసీఆర్‌ను ఇంద్రుడు, చంద్రుడు అని పొగిడిన వారే ఇప్పుడు తిడుతూ.. కాంగ్రెస్ విదిల్చే ఒకటి రెండుసీట్ల కోసం ఎదురు చూస్తున్నారు. అయితే వీరు ఎక్కడా గెలవకున్నా కొన్ని నియోజకవర్గాల్లో ఓటమికి మాత్రం దోహదపడడం ఖాయం. ఇకపోతే అధికార పార్టీని ఎండగడుతూ వచ్చిన షర్మిల చివరకు కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించడం ద్వారా కొంతయినా వారికి అండగా నిలిచారు. తాను నిలబడితే చీలిక ఓట్లతో బీఆర్ఎస్ లాభిస్తుందని ఆమె గుర్తించారు. అందుకే చేసేదేవిరీ లేకపోవడంతో పాటు..చేతులు కాల్చుకోవడం ఇష్టం లేక ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారన్న ప్రచారం సాగుతోంది.




### కడుపులో లేనిది..

కడుపులో లేనిది కౌగిలించుకుంటే వస్తుందా అన్నట్లుగా మారింది జంపింగ్ జపాంగ్ ల పరిస్థితి. అయితే అన్ని పార్టీలలోని కింది స్థాయి నాయకులు, కార్యకర్తలు కొందరు పైసలకోసం ఆశపడి పార్టీ మారుతుంటే, మరికొందరిని బెదిరించి పార్టీ మార్చుతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో ఇలాంటి సంఘటనలు జరిగినా బలవంతంగా పార్టీ మారిన వారంతా తిరిగి సొంత పార్టీలోకి చేరిపోతున్నా వీటికి అడ్డుకట్ట మాత్రం పడడం లేదు. ఎమ్మెల్యే టికెట్ పొందిన కొంతమంది ఇక తామే అక్కడ బాస్ అన్నట్లుగా వ్యవహరిస్తూ ఇతర పార్టీలో చురుకుగా పనిచేసే వారిని బలవంతంగా తీసుకొచ్చి తమ పార్టీ కండువాలు కప్పుతున్నారు. దీనిపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. అసైన్డ్ భూములను అభివృద్ధి పనుల పేరిట ప్రభుత్వం బలవంతంగా లాక్కోవడం, పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపక పోవడంతో పాటు నిర్వాసితులకు జరుగుతున్న అన్యాయంపైనా ప్రశ్నిస్తున్నారు. ఇలా రాజకీయ పార్టీలు ఎవరికి వారు సొంత నిర్ణయాలు తీసుకుంటే చివరకు ఏ పార్టీ లాభం పొందుతుందన్నదే ప్రశ్న.

### బీఎస్పీ ఒంటరిగానే పోటీ..

ఇకపోతే తెలంగాణలో బీఎస్పీకి ఊతంగా నిలిచిన ఐపీఎస్ అధికారి ప్రవీణ్ కుమార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఏ మేరకు ప్రభావం చూపుతారన్నది వేచి చూడాలి. ఈ క్రమంలో ఎన్నికల్లో చిన్న పార్టీలన్నీ తలో దిక్కు చేరిపోతున్నాయి. అయితే పొత్తులు లేకపోతే పోటీ నుంచి విరమించుకోవడం వంటివి చేస్తున్నాయి. కానీ బహుజనసమాజ్ పార్టీ మాత్రం ఆ దిశగా ఆలోచించలేదు. ఒంటరిగా పోటీ చేస్తోంది. కనీసం వంద స్థానాల్లో పోటీ చేసేందుకు ప్రయత్నిస్తోంది. ఇప్పటికే మూడు జాబితాల ద్వారా బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ అభ్యర్థుల్ని ఖరారు చేశారు. అందరి దృష్టిని ఆకర్షించేలా ఓ ట్రాన్స్ జెండర్‌కూ టిక్కెట్ కేటాయించారు. మరో వైపు తాను స్వయంగా జనరల్ సీటులో పోటీకి దిగారు. సిర్పూర్ నుంచి తాడోపేడో తేల్చుకుంటానంటున్నారు. దీంతో ఎన్నికల్లో బీఎస్పీ ప్రభావం ఎంత ఉంటుందన్నదానిపై రాజకీయవర్గాల్లో భిన్నమైన చర్చలు నడుస్తున్నాయి.

### జనరల్ స్థానంలో ప్రవీణ్ కుమార్ పోటీ..

రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం జనాభాలో 17.5 శాతం దళితున్నారు. వీరు రాజకీయ పార్టీల భవితవ్యాన్ని మార్చగలరు. ఆ విషయం రాజకీయ పార్టీలకు తెలుసు కాబట్టే.. పార్టీలన్నీ దళితవాదం అందుకున్నారు. అయితే.. దళితుల్లో సహజంగానే తమను పైకి రానివ్వడం లేదన్న అసంతృప్తి ఉంది. ఆ అసంతృప్తి నుంచి ఇప్పటి వరకూ ఒక్క సరైన నాయకుడు పుట్టుకురాలేదు. ఇప్పుడు తాను ఆ బాధ్యత తీసుకుంటానని.. వారికి నాయకుడిగా ఎదగాలని ప్రవీణ్ కుమార్ ప్రయత్నిస్తున్నారు. ఆయన ఎంత ప్రభావం చూపిస్తున్నది అంచనా వేయడం కష్టంగా మారింది. బీఎస్పీ చీఫ్ ప్రవీణ్ కుమార్ కు రిజర్వ్ నియోజకవర్గంలో పోటీ చేసే అవకాశం ఉన్నప్పటికీ జనరల్ సీటు అయిన సిర్పూర్‌లో పోటీ చేస్తున్నారు. దళితులు, ఆదివాసీలు, బీసీలు, మైనారిటీల పక్షాన గళం విప్పుతున్నా.. వారు ఏ మేరకు బీఎస్పీకి అండగా ఉంటారన్నది కూడా అనుమానమే.

### పార్టీలు మారిన వారితో తీవ్ర నష్టం..

చిన్నాచితక నేతలు పార్టీలు మారితే ఆయా పార్టీలపై పెద్దగా ప్రభావం ఉండకపోవచ్చు కానీ బడా నేతలు సైతం పార్టీలు మారుతుండటంతో ఆయా పార్టీల గెలుపుపై తీవ్ర ప్రభావం పడుతోంది. దీంతో ఆయా పార్టీ అధిష్టానానికి ఇది పెద్ద తలనొప్పిగా మారింది. ఎన్నికల్లో గెలువాలంటే ఆయా స్థానాల్లో ఓటుబ్యాంకు పడిపోకుండా అధిష్టానం గట్టి ప్రయత్నాలు చేస్తున్నాయి. వారు పార్టీ మారకుండా ఉండేందుకు బుజ్జగింపులు సైతం చేపట్టినా ఫలితం కనిపించడం లేదు. అయితే జంపింగ్ జపాంగ్ లతో ఆయా పార్టీలకు ఎంత మేర నష్టం వాటిల్లుతుందో చూడాలంటే డిసెంబర్ 3వ తేదీ వరకు వేచిచూడాల్సిందే.

## నామినేషన్ వేసిన.. రావు పద్మ, కాళీ ప్రసాద్ రావు

**వరంగల్ వాయిస్, హనుమకొండ, పరకాల :** నామినేషన్ల పర్వం మంగళవారం అట్టహాసంగా సాగింది. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ స్థానానికి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రావు పద్మ నామినేషన్ దాఖలు చేశారు. మంగళవారం హనుమకొండలోని ఆర్డీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి ఎల్.రమేష్ కు తన నామినేషన్ పత్రాన్ని ఆమె అందజేశారు. రావు పద్మ వెంట మాజీ ఎమ్మెల్యే మర్తినేని ధర్మారావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొలను సంతోష్ రెడ్డి, దేశిని సదానందం గౌడ్ తదితరులు ఉన్నారు.

### పరకాలలో..

పరకాల బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ కాళి ప్రసాద్ రావు నామినేషన్ వేశారు. మంగళవారం వరంగల్ భద్రకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన ర్యాలీగా పరకాల ఆర్డిఓ కార్యాలయానికి చేరుకొని మొదటి సెట్ నామినేషన్ సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరకాలలో పుట్టి పెరిగిన బిడ్డగా మీ ముందుకు వస్తున్నానన్నారు. ఒక బీసీ బిడ్డగా బీజేపీ నుంచి పోటీ చేస్తున్నానని, ఇద్దరు బడా కాంట్రాక్టర్లను ఢీకొనాలంటే మీ అందరి ఆశీస్సులు ఉండాలని కోరారు. పరకాల ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యంతో మీ ముందుకు వస్తున్నట్లు ప్రకటించారు. ప్రతి ఒక్కరు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంతిలాల్, సీనియర్ నాయకులు దుబాసి వెంకటస్వామి, జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న, పరకాల పట్టణం ప్రధాన కార్యదర్శులు గాజుల నిరంజన్, కుక్కల విజయకుమార్, కిసాన్ మోర్చా అధ్యక్షులు ఆకుల రాంబాబు, పిట్ట కిషోర్, సిరంగి మధు, బలబద్ర రాజు, బండారు కృష్ణ, బీజేవైఎం నాయకులు బాలాజీ మురళి కృష్ణ, నార్లపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ బండ రవీందర్, మాజీ వార్డు సభ్యులు దారుణ నారాయణదాసు, కానుగుల గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రభుత్వం రావాలంటే.. కాంగ్రెస్ గెలవాలి

**వరంగల్ వాయిస్, పరకాల :** రాష్ట్రంలో రానున్నది ప్రజల ప్రభుత్వమే.. గెలువబోయేది మన కాంగ్రెస్ పార్టీనేనని పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఇనగాల వెంకట్రాం రెడ్డి అన్నారు. రైతులు, యువకులు, దళితన్నలు, బడుగు, బలహీన వర్గాల ప్రలజలందరూ అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. గత పది సంవత్సరాలుగా మనల్ని దోచుకొని సంపాదించిన సొమ్ముతో తిరిగి అధికారంలోకి వచ్చేందుకు అధికార పార్టీ కుట్ర పన్నతోందన్నారు. డబ్బు, మద్యం పంచి మన ఓట్లు కొల్లగొట్టేందుకు పింక్ ముఠా ఊరూరా, వాడ వాడలా తిరుగుతోందని విమర్శించారు. సోయి మరిచి వాళ్ళ డబ్బు కట్టలకు, మందు బాటిల్లకు అమ్ముడుపోతే మన బతుకులు సర్వనాశనం చేస్తారని హెచ్చరించారు. దళిత బంధు పేరుతో దళితులనే దగా చేస్తున్న దగా కోర్లకు మీ ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. రైతు బంధు పేరుతో మిమ్మల్ని భ్రమ పెట్టి మీ పంటకు మద్దతు ధర ఇవ్వకుండా గత పది సంవత్సరాలుగా మిమ్మల్ని గోస పెడుతున్న ప్రభుత్వాన్ని తరిమికొట్టాలన్నారు. మన పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వకుండా నరకయాతన చూపిస్తున్న ఈ పింక్ ముఠాను తరిమి కొట్టే సమయం ఆసన్నమైందని తెలిపారు. ఆదమరిచినామా జీవితాలు నాశనం చేసుకున్నట్టే అంటూ హెచ్చరించారు. వృద్ధులారా మీకు పింఛను ఆశ చూపించి మీ మనుమలు, మనుమరాండ్లకు ఉద్యోగాలు ఇవ్వకుండా వాళ్ల చావులకు కారణం అవుతున్న దగాకోరులను తరిమేయండని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ గెలుస్తుంది.. మీ కష్టాలు తీరుస్తుందంటూ హామీ ఇచ్చారు. ప్రజల ప్రభుత్వం రావాలంటే కాంగ్రెస్ గెలవాలని ఇనగాల వెంకట్రాం రెడ్డి తెలిపారు.

## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే.. కేసీఆర్ మళ్లీ రావాలి

**మొదటి పేజీ తరువాయి..** కాంగ్రెస్ కు అవకాశం ఇస్తే మళ్ళీ అల్లకల్లోలాలు సృష్టించి ప్రజలను ఆగం చేస్తారన్నారు. వరంగల్ చార్ బౌలీలోని నోబెల్ ఫంక్షన్ హాల్ లో కార్పొరేటర్ బస్వరాజు శిరీష శ్రీమాన్ ఆధ్వర్యంలో మైనారిటీ పెద్దలు ఏర్పాటు చేసిన గ్యార్మీ వేడుకలకు నన్నపునేని నరేందర్ ముఖ్య అతిథిగా హాజరైన ప్రసంగించారు. తెలంగాణ సర్కారు మైనారిటీల అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తోందన్నారు. షాదీముబారక్, మైనారిటీ బంధు అందిస్తూ అండగా నిలుస్తుందన్నారు. మైనారిటీల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద ఎత్తున నిధులు కేటాయించారన్నారు. తూర్పు నియోజకవర్గంలో మైనారిటీలపై ప్రేమతో అత్యధిక నిధులు కేటాయించి షాదిఖాన, మసీదు, జెండా గద్దెలు, దర్గాల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించామన్నారు. ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మ్యానిఫెస్టోలో మహిళలకు సౌభాగ్య లక్ష్మి ద్వారా నెలకు రూ.3వేలు అందించబోతున్నామన్నారు. గ్యాస్ రూ.400లకే అందిస్తామని, మైనారిటీలకు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మూడో సారి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. అప్పుడే రాష్ట్రం మరింత గొప్పగా అభివృద్ధి సాధిస్తుందన్నారు. నియోజకవర్గంలో బ్రహ్మాండంగా అభివృద్ధి, సంక్షేమ పాలన అందిస్తున్నామన్నారు. గతంలో 55 ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్ ఇక్కడ అజంజాహి మిల్స్ అమ్ముకున్నదని, కార్మికులను రోడ్డున పడేసి ఉపాధి కోల్పోయే విధంగా చేశారన్నారు. మళ్ళీ కాంగ్రెస్ పాలకులను నమ్మితే తెలంగాణ పరిస్థితి దారుణంగా మారుతుందని, అల్లర్లు సృష్టిస్తారని హెచ్చరించారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రశాంతంగా ఉంటుందన్నారు. ఆగమాగం కాకుండా అభివృద్ధి చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖాదీ బోర్డ్ చైర్మన్ మౌలానా, కార్పొరేటర్ బస్వరాజు శిరీష శ్రీమాన్, మైనారిటీ మత పెద్దలు, మైనారిటీ నాయకులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బీసీల ఆత్మ గౌరవ సభకు తరలిన బీజేపీ శ్రేణులు



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హైదరాబాద్ లో జరిగే బహిరంగ సభలో పాల్గొని బీసీలను ఉద్దేశించి మాట్లాడేందుకు, బీసీ డిక్లరేషన్ కృతజ్ఞతగా ధన్యవాదాలు తెలిపేందుకు వర్ధన్నపేట శ్రేణులు బహిరంగ సభకు తరలి వెళ్లాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ రాబోయే తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని గెలిపిస్తే బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించిన సందర్భంగా బీసీల ఐక్యత నిరూపించి భారతీయ జనతా పార్టీని గెలిపించేందుకు పార్టీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. గత 60 సంవత్సరాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో గాని తెలంగాణ ఏర్పడిన తర్వాత గాని బీసీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వని ప్రభుత్వాలను పార్టీలను ఓడించి బీసీల ఐక్యత చాటాలని వర్ధన్నపేట నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పెద్దూరి రాజు మండల అధ్యక్షుడు రాయపురం కుమారస్వామి, జిల్లా నాయకులు కుందూరు మహేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పోతం మధుకర్, మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి కృష్ణమూర్తి, బూత్ అధ్యక్షులు చిర్ర రాకేష్, బండారి ప్రశాంత్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## మేమంతా గండ్ర రమణారెడ్డి వెంటే..



**వరంగల్ వాయిస్, శాయంపేట :** భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం శాయంపేట రెడ్డి సంఘం నాయకులు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి బీఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ కారు గుర్తుకే తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గండ్ర వెంకటరమణ రెడ్డిని గెలిపించుకుంటామని, సుమారు 210కుటుంబాల రెడ్డి కుల సంఘం సభ్యులు సంపూర్ణ మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి రెడ్డి కుల సంఘం కమిటీ సభ్యులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కుసుమ శరత్, పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ వంగాల నారాయణరెడ్డి, శాయంపేట ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్, మండల పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మామిడి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు బీజేపీ ప్రచారం



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** మండలంలోని కటాక్షపురం గ్రామంలో మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం ఆధ్వర్యంలో మాజీ జడ్పీటీసీ టింగిలికారి సత్యనారాయణ బీజేపీ తీర్థ పుచ్చుకున్నారు. ఆయనకు పరకాల బీజేపీ అభ్యర్థి డా.పగడాల కాళీ ప్రసాద్ రావు బీజేపీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. అనంతరం గడపగడపకు బీజేపీ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంత్ లాల్, ఎంపీటీసీ భయ్యా రమా-రాజు, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, బలవంతుల రాజు, బీజేపీ సీనియర్ నాయకులు వంగాల బుచ్చిరెడ్డి, మాడిశెట్టి రవీందర్, పూజారి సత్యనారాయణ, ఆర్టీఐ యాక్ట్ శ్రావణ్ కుమార్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి గిరిధర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు గోదాసి చిన్న, బూత్ అధ్యక్షుడు వాడేకారి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# హ్యాట్రిక్ కొట్టి చరిత్ర సృష్టించబోతున్నాం

### ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో హ్యాట్రిక్ విజయం సాధించి పరకాల చరిత్రను తిరగరాయబోతున్నామని పరకాల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మంగళవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ పరిధిలోని గొర్రెకుంట గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ ఒక ప్రణాళికతో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారు. చరిత్రలో నిలిచిపోయేలా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నేరుగా ప్రజలకు చేరవేస్తున్నారు. అలాంటిది నేడు రాష్ట్రంలో దొంగల హడావిడి ఎక్కువైంది. వారికి ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. 60సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజలను విస్మరించిన కాంగ్రెస్ పార్టీ నేడు ఎన్నికలు రాగానే ఆరు గ్యారెంటీలు అని మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మళ్లీ మోసం చేయాలని వస్తున్నారని విమర్శించారు. పదేండ్ల ముందు మన జీవన విధానం, నేడు మన జీవన విధానం ఎలా ఉందో ప్రజల గమనించాలని కోరారు. 60ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ చేయలేని పనులు పదేండ్లలో కేసీఆర్ చేసి చూపెట్టారని పేర్కొన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రం దేశంలో అగ్రగామిగా నిలిచిందంటే దాని వెనకాల కేసీఆర్ కృషి ఎంతో ఉందన్నారు. గత ఎన్నికల్లో మేనిఫెస్టోలో లేని ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేశామని తెలిపారు. మళ్లీ కేసీఆర్ భరోసాలో ఇచ్చిన హామీలను అమలు చేసే దమ్ము కేసీఆర్ కు ఉందన్నారు. మీకోసం, మీ సంక్షేమం కోసం, యువత బంగారు భవిష్యత్ కోసం అహర్నిశలు కృషి చేస్తూ, మీకు ఎల్లవేళలా అండగా ఉండే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని, మూడోసారి కేసీఆర్ ను ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. అలాగే ఎన్నికలు రాగానే కనిపించే ప్రతిపక్ష పార్టీలను నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రేటర్ వరంగల్ మహా నగర పాలక సంస్థ 16వ డివిజన్ పరిధిలోని కీర్తినగర్ కాలనీలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ ఎంతో అభివృద్ధి చేశామని, గతంలో కీర్తి నగర్ కాలనీ ఎలా ఉండేదని, ఇప్పుడు ఎలా ఉందని ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికలు రాగానే వచ్చే ప్రజలు గుర్తుకు వచ్చే ప్రతిపక్ష పార్టీలను నిలదీయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళలు, డివిజన్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన ఎవరికి మద్దతిస్తుందో వారిదే గెలుపు



**వరంగల్ వాయిస్, కురవి :** మండల కేంద్రంలో జరిగిన సేవాలాల్ సేన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ వెంకన్న నాయక్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గంలో సేవాలాల్ సేన ఎవరికి మద్దతిస్తుందో వారిదే గెలుపని అన్నారు. ఈ ఎన్నికల్లో త్వరలో ఉమ్మడి నిర్ణయం తీసుకొని సేవాలాల్ సేన మద్దతును ప్రకటిస్తామని, అన్ని తండాలలో సేవాలాల్ సేన సైనికులు కార్యకర్తలు బలంగా ఉన్నారని, జాతి కోసం అహర్నిశలు తపించే సేవాలాల్ సేన సైనికులు, ఈ ఎన్నికల్లో మంచి వ్యక్తిని ఎన్నుకొని ఈ నియోజకవర్గ అభివృద్ధిని కోరుకోవాలని అన్నారు. సేవాలాల్ సేన సత్తా చాటుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జాతీయ కోర్ కమిటీ సభ్యులు ధరావత్ మోతిలాల్ నాయక్, జిల్లా అధ్యక్షుడు గుగులోత్ నందులాల్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాదవత్ రాంబాబు నాయక్, బానోత్ గణేష్ నాయక్, డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జి భూక్య నరేష్ నాయక్, కురవి మండల అధ్యక్షులు బొద కిరణ్ నాయక్, బొద సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ భాస్కర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్వీ కోఆర్డినేటర్ బైరపాక ప్రశాంత్ ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్ఎస్వీ నూతన ఇంచార్జిగా మసూద్ పాషా సయ్యద్, ప్రెసిడెంట్ గా హరీష్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ చెన్నం మధు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కపిలవాయి రాంబాబు మాట్లాడుతూ సంక్షేమ అభివృద్ధి ఫలాలే మనల్ని గెలిపిస్తాయని, వినయ భాస్కర్ బడుగు, బలహీన వర్గాల నాయకుడని, తెలంగాణలో అమలవుతున్న పథకాలు దేశంలోనే ఏ రాష్ట్రాలలో లేవని, అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి పథకాలు లేవని, కాంగ్రెస్ కర్ణాటకలో ఇచ్చిన హామీలకు అక్కడి ప్రజలు తిరగబడుతున్నారని, మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో అక్కడి అబద్ధపు హామీలను ఇస్తున్నారని అన్నారు. ఆరు గ్యారంటీలు కాదు, 60 గ్యారెంటీలు ఇచ్చిన కూడా కాంగ్రెస్ ను ఇక్కడి ప్రజలు ఎవరు నమ్మరని, వినయ భాస్కర్ ను భారీ మెజార్టీ తో గెలిపించుకునే బాధ్యత మనదే అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సుమన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కపిలవాయి రాంబాబు, బీఆర్ఎస్వీ నాయకులు పస్తం అనిల్, పిట్టల కళ్యాణ్, యూత్, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చల్లా ధర్మారెడ్డి గెలుపునకు ఇంటింటి ప్రచారం

**వరంగల్ వాయిస్, నడికూడ :** మండల కేంద్రంలో మంగళవారం పరకాల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి గెలుపు కోసం నడికూడ మండల కేంద్రంలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో నడికూడ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి(చందు), స్థానిక సర్పంచ్ ఊర రవీందర్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అర్చన నిర్వహించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, అదే విధంగా పరకాల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి చల్లా ధర్మారెడ్డిని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడికూడ గ్రామ ఇంచార్జీ, రైతు బంధు మండల కోఆర్డినేటర్ సుధాటి వెంకటేశ్వర్ రావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు నారగాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రావుల కిషన్, ఎంపీటీసీ అప్పం చేరాలు, ఉప సర్పంచ్ కిన్నెర మణి, పీఏసీఎస్ డైరెక్టర్ ఊర సతీష్ రావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్లారెడ్డి, ప్రభాకర్ రావు, రవీందర్ రావు, సారయ్య, రంజిత్,



మండల యూత్ అధ్యక్షుడు బొల్లారం అనిల్ కుమార్, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు దురిశెట్టి వెంకటేష్, సోషల్ మీడియా మండలం ప్రధాన కార్యదర్శి బియ్యాల ప్రశాంత్, గ్రామ యూత్ అధ్యక్షుడు దుప్పటి సుమన్, గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజేష్, విజయ్, యూత్ నాయకులు శ్రీకాంత్, రమేష్, కృపాకర్, అఖిల్, వంశీ, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వాయిస్ Evening Daily
మంగళవారం 07, నవంబర్ 2023
www.warangalvoice.net

# సైంటిఫిక్ టెంపర్‌పై జాతీయ ప్రచారం

## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రారంభం




**వరంగల్ వాయిస్, హనుమకొండ:** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సీవీ రామన్ జయంతి నవంబర్ 6 నుంచి ఫిబ్రవరి 28వరకు చేపట్టిన 'జాతీయ శాస్త్రీయ దృక్పథ ప్రచార ఉద్యమం'లో భాగంగా జాతీయ శాస్త్రీయ దృక్పథ ప్రచార కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. కాకతీయ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజారెడ్డి అధ్యక్షతన జరిగిన వైజ్ఞానిక సదస్సులో "ప్రగతికి తొలి మెట్టు ప్రశ్న"అని నినదించే పోస్టర్ ను విడుద చేశారు. వైజ్ఞానిక సదస్సులో ప్రధాన వక్త నిట్ విశ్రాంత ఆచార్యులు ఏ రామచంద్రయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రగతికి తొలి మెట్టు ప్రశ్న అని, ఎవరైతే ప్రతిదానిని గుడ్డిగా నమ్మక ప్రశ్నిస్తూ అనేక విషయాలను తెలుసుకుంటారో వారే ప్రగతి పథంలో పయనిస్తారని అన్నారు. సీవీ రామన్ సముద్రయానం చేయుచున్న సమయంలో సముద్రం నీలిరంగులో ఎందుకు ఉంది?, ఆకాశం నీలిరంగులో ఉండటం వలన లేక మరేదైనా కారణమా? అని ఆయనకు ఎదురైన అనేక ప్రశ్నలతో ఆలోచించడంతో వాటికి జవాబులు గురించి కృషి చేయడం వలనే అతడికి నోబెల్ బహుమతి వచ్చిందని తెలిపారు. కాబట్టి ప్రతి విద్యార్థి ప్రశ్నించే తత్వాన్ని, శాస్త్రీయ దృక్పథం అలవరచుకోవాలన్నారు. తద్వారా జ్ఞాన సమాజ నిర్మాణం అవుతుందని అన్నారు. ప్రభుత్వాలు శాస్త్రీయ ఆలోచనల పెంపుదలకు కృషి చేయడం లేదని, రాజ్యాంగంలో ప్రకటించిన 51 ఏహెచ్ ప్రకారం ప్రతి పౌరుడు శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండేలా కృషి చేయాలన్నారు. ప్రభుత్వాలు శాస్త్రీయ పరిశోధనలకు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం ప్రోత్సాహకాలు అందించకపోవడం కారణంగా మేధావులు శాస్త్ర పరిశోధనల వైపు రాలేకపోతున్నారన్నారు. అందుకే నేడు జేవీవీ ఆధ్వర్యంలో సైంటిఫిక్ టెంపర్ పై జాతీయ ప్రచారాన్ని ప్రారంభించిందని దీనికి హేతుబద్ధమైన విమర్శనాత్మకంగా ఆలోచించే వ్యక్తులందరూ సైంటిఫిక్ టెంపర్ పై జాతీయ ప్రచారంలో భాగస్వాములు కావాలని జేవీవీ పిలుపునిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా డాక్టర్ రమేష్ వ్యవహరించారు. జన విజ్ఞాన వేదిక హానుమకొండ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల వేణు, కళాశాల అధ్యాపకులు డాక్టర్ మసూద్, డాక్టర్ నరేందర్, డాక్టర్ సత్యనారాయణ, శ్యామల చంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీకేఎంయూ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** బీహార్ రాష్ట్రం పాట్నాలో ఈనెల 2నుంచి 5వరకు జరిగిన భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ 15వ మహాసభలో తాటిపాముల వెంకట్రాములు జాతీయ కార్యవర్గ సభ్యుడిగా నాలుగో సారి ఎన్నికయ్యారు. వీరి ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేశారు. విద్యార్థి, యువజన రంగాలలో వివిధ బాధ్యతలను నిర్వహించిన వెంకట్రాములు, సీపీఐ వరంగల్ ఉమ్మడి జిల్లాకార్యదర్శిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలను ఎంతో సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రాములు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను మహాసభలో చర్చించి వాటి సాధనకు పోరాట కార్యక్రమాన్నిరూపొందించడం జరిగిందన్నారు. డిమాండ్ల సాధనతో పాటు సామాజిక న్యాయాన్ని సాధించేందుకు సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని మహాసభ కార్మిక వర్గానికిపిలుపునిచ్చిందని వెంకట్రాములు తెలిపారు.

## ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలి



**వరంగల్ వాయిస్, నడికూడ :** పరకాల నియోజకవర్గంలోని నడికూడ మండలం పులిగిళ్ల గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని, నియోజకవర్గంలో టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేసుకుంటున్నామని, దాని ద్వారా ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు దక్కించుకుంటామని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో కుక్కల సంతోష్, రంజిత్, రాకేష్, ఒడులాపూర్ నితీష్, కుక్కల సందీప్, మోటుపోతుల సమ్మయ్య, సురబు వినయ్, కుక్కల శ్రీకాంత్, ఎండీ.షేముషారద్దీన్, పర్శ రమేష్, బొల్లే వెంకటేష్, రాజు, ఇనుగాల వంశీ, బోగం కిషోర్, శ్రీకాంత్, రాజేష్, గజ్జ మనిరాజ్, బోగం అన్వేష్, దాసరి రాహుల్, బొల్లే శ్రావణ్, ఇనుగాల అభి, బెతూ శ్రీకాంత్, జక్కుల వినయ్, దడ్డు ప్రణయ్, కుక్కల రమేష్, చెలిక నగేష్, కాసు సంతోష్, మెండి సురేష్, పంజాల సారంగపాణి, అమ్మ సంతోష్, దొంగల వినయ్ ఉన్నారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో చల్లా సతీమణి జ్యోతి



**వరంగల్ వాయిస్, పరకాల :** పదేండ్ల ప్రస్థానంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ఆదరించి పట్టం కట్టాలని, మా బలం.. బలగం నియోజకవర్గ ప్రజలేనని పరకాల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి అన్నారు. మంగళవారం పరకాల మండలం లక్ష్మీపురం గ్రామంలో గడప గడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అడుగడుగున పూల వర్షం కురిపించారు. మహిళలు మంగళహారతులతో అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చల్లా జ్యోతి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఎమ్మెల్యే అభివృద్ధి చేశారాన్నారు. మహిళల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. రాష్ట్రంలో అనేక పథకాలతో అన్ని వర్గాలకు ఆర్థిక తోడ్పాటుకు చేయూతనిస్తున్నారని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం మరింత ముందుకు వెళ్లాలంటే రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేసి మన అభ్యర్థి మీ అభిమాన నాయకుడు చల్లా ధర్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని పులుపునిచ్చారు. గ్రామ మహిళలు మూకుమ్మడిగా కారు గుర్తుకు ఓటు వేసి మరింత గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు కాంగ్రెస్ నాయకుల ప్రచారం



**వరంగల్ వాయిస్, గోరికొత్తపల్లి :** భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని నూతన గోరికొత్తపల్లి మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ సుధనబోయిన ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రేస్ ఆరు గ్యారంటీ పథకాలను గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహాలక్ష్మి, రైతు భరోసా, గృహలక్ష్మి, ఇందిరమ్మ, యువ వికాస, చేయూత పథకాలను అమలు చేస్తుందని ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో భూపాలపల్లి ఎమ్మెల్యేగా గండ్ర సత్యనారాయణ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు వైనాల ప్రభాకర్, సీనియర్ నాయకులు జోరు సుదర్శన్, తుమ్మనపల్లి ప్రేమాజీ, వనం పోశాలు, రాజయ్య, బొమ్మ సాంబయ్య, జూపాక మొగిలి, పుట్ట ఎల్లస్వామి, సాదు భిక్షపతి, పుట్ట రవి, ఈర్ల శ్యామ్, ఓమాజీ, నరేష్, రాజు, కాంగ్రెస్ యూత్ నాయకులు నితిన్, అశోక్, అవినాష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** భద్రకాళీ అమ్మవారి ఆలయంలో మంగళవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రావు పద్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భంగా ఓరుగల్లు ప్రజల ఇలవేల్పు శ్రీ భద్రకాళీ అమ్మవారి ఆశీస్సులతో నామినేషన్ దాఖలు చేయడానికి హనుమకొండ ఆర్డీఓ కార్యాలయానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రావు పద్మ బయలుదేరారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** మండలానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ జనగం శ్రీలత రాజు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. నీరుకుళ్ల గౌడ కులస్తులందరూ కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ ఎన్నికలలో రేవూరి ప్రకాష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని గౌడ కులస్తులు హామీ ఇచ్చారు. పదేళ్లలో ఎమ్మెల్యేగా ఉన్న చల్లా ధర్మారెడ్డి ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చకుండా కాంట్రాక్టర్లతో గుట్టలను, ప్రభుత్వ భూములను కబ్జా చేశారని ప్రజల మండిపడుతున్నారు. దాడులు, దౌర్జన్యాల తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. ప్రతి గ్రామంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని ప్రజలు నిలదీస్తున్నారని అన్నారు.

## శ్రీబుగులు వెంకటేశ్వర స్వామికి పత్యేక పూజలు



**వరంగల్ వాయిస్, చెల్పూరు :** శ్రీబుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానం చెల్పూరు గుట్ట ఆలయంలో మంగళవారం పురస్కరించుకొని శ్రీ స్వామివారికి అష్టోత్తర పాదపద్మారాధన సేవ, బంగారు పద్మాలతో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారి తీర్థప్రసాదములు స్వీకరించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారిణి బి.లక్ష్మీ ప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు, బి.రవీందర్ శర్మ, ఆలయ సిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**వరంగల్ వాయిస్, దేవరుప్పుల :** మండలంలోని మన్ పహాడ్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు కోల రాజు, జోగు గణేష్, జిల్లా ఎస్సీ అధ్యక్షుడు నల్లా శ్రీరాం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మన్ పహాడు గ్రామ శాఖ అధ్యక్షుడు జోగు రామన్న, మండల నాయకులు ఓడపల్లి రవి, మాజీ పారిపెల్లి శ్రీను, కడారి శేఖర్, యూత్ అధ్యక్షుడు వెల్పుల క్రిష్ణ, మామిండ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కామధేనువు లాంటిది కాంగ్రెస్ పార్టీ



**వరంగల్,వాయిస్, డోర్నకల్ :** ప్రజలకు ఆరోగ్యాలు ఇచ్చే కామధేనులాంటిది కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాటోత్ నెహ్రూ నాయక్ అన్నారు. కురవి వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యక పూజలు చేసిన అనంతరం డోర్నకల్ మండల కేంద్రంలో రోడ్డు షోలో పాల్గొని మాట్లాడారు. గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రెండు సార్లు ఓటమి పాలైన తనకు ఈసారి గెలిపించాలని కోరారు. బంగారు తెలంగాణ మాటున బీఆర్ఎస్ సర్కార్ దోపిడీలకు పాల్పడుతున్న కేసీఆర్ పాలనను అంతమొదించేందుకు కాంగ్రెస్ కు ఓటు వేయాలని కోరారు. కేసీఆర్ తన డబ్బా తాను కొట్టుకుంటూ గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను నమ్మించి నట్టేట ముంచిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. దళితున్ని సీఎం, డబుల్ బెడ్రూం ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి, మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్ అమలు చేయకుండానే ప్రభుత్వం మరోసారి ప్రజలను మోసం చేసేందుకు ముందుకు వస్తుందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓటు వేసి గెలిపిస్తే రైతులకు రెండు లక్షల పంట రుణ మాఫీ, ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. ఈ సందర్భంగా చిలుకోడు గ్రామ సర్పంచ్ రాయల వెంకట్ బాబు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బత్తుల శ్రీనివాస్, దోమల లక్ష్మణ్, రామ తదితరులు పాల్గొన్నారు.

## నరకాసుర వధ ఉత్సవాలకు రావాలని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌కు ఆహ్వానం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఈనెల 11న శనివారం దీపావళి పండుగ సందర్భంగా నిర్వహించే నరకాసుర వధ ఉత్సవాలకు వరంగల్ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యుడు నన్నపునేని నరేందర్‌ను ముఖ్య అతిథిగా రావాలని ఆహ్వానించారు. ఉత్సవాల సందర్భంగా ప్రజలకు సందేశం, శుభాకాంక్షలు తెలియపరచాలని నరకాసుర వధ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికను అందజేశారు. ఉత్సవాలలో సంస్కృతిక కార్యక్రమంతో పాటు 70ఫీట్ల ఎత్తు గల నరకాసుర విగ్రహానికి బాణసంచాలు అమర్చి దహనం చేయటం జరుగుతుందని అధ్యక్షుడు మరుపల్ల రవి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కు తెలిపారు. ఆహ్వాన పత్రిక ఇచ్చిన వారిలో కనుకుంట్ల రవి, అవునూరి రామ్మూర్తి, వనం కుమార్, మరుపల్ల గౌతమ్, వంగరి సురేష్, దూడ కొమురెల్లిలు ఉన్నారు.

## మీ కష్టసుఖాలలో తోడుంటా..

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్



**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** వీణవంక మండలం నర్సింగపూర్, వల్ బాపూర్, కనపర్తి, బేతిగల్ గ్రామలలో ప్రచారాన్ని ప్రారంభించిన ప్రణవ్ కు డప్పు చప్పుళ్లు, కోలాటాలు, నృత్యాలు చేస్తూ గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ప్రచార రథం పై నర్సింగాపూర్ శివాలయం వద్దకు చేరుకున్న కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్ ప్రజలకు ప్రతి ఒక్కరికి చేతులు జోడించి అభివాదం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను మీలో ఒక్కడినేనని మీ ఇంట్లో కొడుకు లాగా ఆదరించాలని, మీతో పాటు మీ కష్టసుఖాలలో పాలుపంచుకుంటానని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని పాలించిందని, ఈ సమయంలో ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. మేనిఫెస్టో రూపొందించిన తర్వాత మేము నిర్ణయించిన 500 గ్యాస్ సిలిండర్ ధరను 400 కి ఇస్తాను అనడం విడ్డూరంగా ఉందన్నారు. గత పదెల్లుగా అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకు రాని సిలిండర్ ఇప్పుడు ఎందుకు గుర్తొచ్చిందని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి మనం బహుమానంగా ఇచ్చేది కాంగ్రెస్ గెలుపేనని ఆయన అన్నారు. మాటిచ్చి నెరవేర్చే తత్వం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉంటుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టే ప్రతి పథకాన్ని మీ ఇంటికి తీసుకొచ్చే బాధ్యత నేను తీసుకుంటానని ప్రణవ్ హామీఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన మేనిఫెస్టోలో మహిళలకు పెద్దపీట వేసిందన్నారు. ఏడుసార్లు హుజురాబాద్ నియోజకవర్గం నుంచి గెలుపొందిన వ్యక్తి ఈ ప్రాంతానికి చేసిందేమీ ఏమీ లేదని మండిపడ్డారు.

## అందరివాడు దాస్యం వినయ్ భాస్కర్

### ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** న్యూశాయంపేట సమీపంలో రజక భవనంలో మంగళవారం రజక సంఘం, సెలూన్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనమండలి సభ్యుడు బస్వరాజు సారయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సారయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల నాయకుడు ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. కమ్యూనిటీ భవన నిర్మాణానికి వినయ్ భాస్కర్ ఎంతగానో సేవ చేశాడని, అదేవిధంగా సెలూన్ అసోసియేషన్ కూడా 600గజాలు ఇప్పించిన ఘనత వినయ్ భాస్కర్‌కు దక్కుతుందన్నారు. మీరు గెలిపిస్తే ఎన్నికల తర్వాత మంత్రి అవుతాడని, మీకు మరిన్ని సేవలు చేస్తాడని ఈ సందర్భంగా తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యంత ఆత్మీయంగా పలకరించే వ్యక్తి వినయ్ భాస్కర్ అని, పశ్చిమ నియోజకవర్గ ప్రజలందరికీ మంచి భవిష్యత్తు ఉందన్నారు. కేసీఆర్ అన్ని కుల సంఘాలకు ఎంతగానో ప్రాధాన్యత ఇచ్చారని, అదేవిధంగా మన కుల సంఘానికి కూడా రూ.6 కోట్లు నిధులు ఇచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది, బీఆర్ఎస్ పార్టీదని అన్నారు. అలాంటి ప్రభుత్వానికి మనం ఓటు వేసి, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇంతమంది వచ్చి ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ కు మద్దతు తెలపడం ఆనందంగా ఉందని, అందరి ఆశీర్వాదం, సహకారంతో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మాజీ కార్పొరేటర్ దాస్యం విజయ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరితో సన్నిహిత సంబంధం ఉందని, ప్రతి ఇంటిలోని వ్యక్తులు మాకు తెలుసని అన్నారు. గడప కోటేష్ కుమార్ రూపొందించిన కరపత్రాలను బస్వరాజు సారయ్య ఆవిష్కరించారు. ప్రతి ఒక్కరు ఒక్కొక్క ఇంటికి ఈ కరపత్రాల ద్వారా వెళ్లి, కేసీఆర్ రాష్ట్ర ప్రభుత్వం రజకుల అభ్యున్నతి కోసం ఏం చేసిందో తెలపాలన్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ మధు చందర్ సభాధ్యక్షత వహించగా, కార్పొరేటర్లు చీకటి శారద ఆనంద్, నెక్కొండ కవితా కిషన్, మాజీ కార్పొరేటర్లు శివశంకర్, జోరిక రమేష్, నాయకులు సురేష్, గూడెల్లి రామచంద్రం, సమ్మయ్య, అంకయ్య, రాజు, సూర్య ప్రకాష్, రామస్వామి, సాంబయ్య, రమేష్, కృష్ణ, వేణు, నరేందర్, దుబ్బాకుల సారయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థి కీర్తిరెడ్డి గెలుపే ధ్యేయం



**వరంగల్ వాయిస్, రేగొండ :** భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి గెలుపే ధ్యేయంగా రాష్ట్ర జిల్లా మండల నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. రేగొండ, గొరికొత్తపల్లె మండలంలోని పలు గ్రామాలలో బిజెపి నాయకులు ప్రచారాలను చేసి కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. గోరి కొత్తపల్లి మండలం దామరంచపల్లి గ్రామంలో మంగళవారం బీజేపీ మండలాధ్యక్షుడు దాసరి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డిని భూపాలపల్లి ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచార నిర్వహించారు. ఈ ఇంటింటి ప్రచారానికి ముఖ్య అతిథిగా పాల్గొని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెన్నంపల్లి పాపన్న మాట్లాడుతూ రాష్ట్రంలో నిజాం నిరంకుశత్వ పాలన జరుగుతుందని, గృహలక్ష్మి పేరుతో అమాయక ప్రజలను ఎన్నికల ముందు పథకాన్ని ఆశ చూపి ఎన్నికల నిబంధన పేరుతో ప్రజలను మోసం చేశారని, కానీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిన్న తీసుకున్న నిర్ణయం చాలా అర్హులైన ప్రజలకు కోసం ఇల్లు నిర్మిస్తామని చెప్పడం సంతోషకరమని పాపన్న ప్రజలకు తెలిపారు. దేశంలోని ప్రతి పేద ప్రజలకు కడుపునిండా తిండి పెట్టడానికి ఉచితంగా రేషన్ బియ్యాన్ని ఐదు సంవత్సరాలు పొడిగించడం సంతోషకరమైన విషయమని అన్నారు. కేంద్ర పథకాల ద్వారా ఉచిత వైద్యం, విద్య వంటి మహా యోగమైన కార్యక్రమాల పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలన కొనసాగుతున్నందున తెలంగాణ రాష్ట్రంలో బీజేపీకి ఆదరణ లభిస్తుందన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో కీర్తి రెడ్డిని గెలిపించి బీజేపీ జెండాను ఎగురవేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు లింగంపల్లి ప్రసాద్ రావు, సురుగురి రాజేందర్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలసాని తిరుపతిరావు, సుంకరి మనోహర్, కాంతాల సర్వోత్తమ రెడ్డి, ఎడల్లి వెంకట్ రెడ్డి, కాంతాల నారాయణరెడ్డి, గన్ రెడ్డి లింగారెడ్డి, మెతుకుపల్లి బుచ్చిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పెండేలా రాజు, గోరి కొత్తపల్లి మండల నాయకులు దాసరి అనిల్, రఘుపతి రెడ్డి, బీజేపీ మండల ఉపాధ్యక్షులు సుమన్, బోట్ల కొయ్యడ రాజు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి సద్భావనతోనే మానవ మనుగడ

### డాక్టర్ పరికిపండ్ల అశోక్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వర్యంలో "వందే విశ్వ మాతరం" పేరుతో చిగురుమళ్ల శ్రీనివాస్ 100 దేశాలలో శాంతి, సద్భావన యాత్ర శుభారంభం సందర్భంగా మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రం అంబేడ్కర్ సెంటర్ లో "శాంతి సద్భావన యాత్ర" గోడ పత్రికలను జిల్లా వందే విశ్వ మాతరం సమన్వయ కర్త కవి రచయిత– గుర్రపు సత్యనారాయణ అధ్యక్షతన చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు డాక్టర్ పరికిపండ్ల అశోక్ అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ప్రపంచ సాహిత్య చరిత్రలో అపూర్వంగా జరుగుతున్న బృహత్తర కార్యక్రమమని సాహిత్యం ద్వారా సామాజిక చైతన్యం, మానవీయ విలువలను పెంపొందింపజేయడం, ప్రకృతి రక్షణ, పర్యావరణ పరి రక్షణ, విశ్వ శాంతి, విశ్వ మానవ సౌభ్రాతృత్వం వంటి మహత్తర లక్ష్యాలతో యాత్ర కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భువన విజయం అధ్యక్షుడు వెంకట రాణా ప్రతాప్, తెలంగాణ సామాజిక రచయితల సంఘం అధ్యక్షుడు ఇమ్మడి రాంబాబు, తెలంగాణ ఉద్యమకారులు గుంజే హనుమంతు, చాపల వెంకన్న పాల్గొన్నారు.

## బీజేపీకి యువకులే స్టార్ క్యాంపెనర్లు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** బీఆర్ఎస్ పార్టీకి చెందిన యూత్ జిల్లా నాయకులు నాయిని కృష్ణ మోహన్ (భారత్ ) బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి తన సహచర యువకులతో కలిసి హుస్సేన్ నాయక్ సమక్షంలో బీజేపీలో చేరారు. వివిధ గ్రామాల, వార్డు లకు చెందిన యువకులు దాదాపు 250మంది ఆయనతో పాటు బీజేపీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానుకోట నియోజవర్గంలో భారతీయ జనతా పార్టీ అధికారంలో రావడం ఖాయమని, ప్రతి ఒక్కరూ కూడా గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తోడుగా నేనున్నానని, యువకులే బీజేపీ స్టార్ క్యాంపెనర్లు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సురేందర్, అసెంబ్లీ కన్వీనర్ సిద్ధార్థ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు చెవిటి ఐలయ్య, మండల అధ్యక్షుడు నవీన్ నాయుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లె సందీప్, మానుకోట మండల కోఆర్డినేటర్, మాజీ ఎంపీటీసీ శ్రీను, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సంపత్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు రాంబాబు, గిరిజన మోర్చా జిల్లా నాయకుడు నరేష్, శ్రీకాంత్, కిరణ్, మాలోత్ బాలు, యుగేందర్, బీజేవైఎం జిల్లా నాయకులు సురేందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయం

## కాంగ్రెస్ అభ్యర్థి ఝాన్సీ యశస్విని రెడ్డి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మండలంలోని కొమ్మనపల్లి తండా, చింతలపల్లి, జిక్ తండా గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ -పల్లె పల్లెకు ఝాన్సమ్మ కార్యక్రమంలో ఝాన్సీ యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా బతుకమ్మలతో, బోనాలతో గ్రామం మహిళలు ఘన స్వాగతం పలకగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఊసరవెల్లి దయాకర్ రావును తరిమికొట్టేందుకు ప్రజలందరూ నడుంబించాలన్నారు. పేదలకు భూములు ఇవ్వాలన్న, ఇండ్లు కట్టించాలన్న, మన పొలాలకు నీళ్లు రావాలన్న, మన బిడ్డలకు ఉద్యోగాలు రావాలన్న, పరిశ్రమలు ఏర్పాటు జరగాలన్న రావాల్సింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. 9సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండని, తొమ్మిది సంవత్సరాల చేయని అభివృద్ధి, ఐదు సంవత్సరాల్లో చేసి చూపిస్తామని తెలిపారు. దళిత బంధు ఇయ్యలే, బీసీ బంధు ఇయ్యలే, గిరిజన బంధు ఇయ్యలే, డబల్ బెడ్ రూమ్ ఇయ్యలే, గృహలక్ష్మి ఇయ్యలే, అన్నీ బంద్ చేసిన బీఆర్ఎస్ సర్కారును కూడా డిసెంబర్ 30న బంద్ చేద్దామని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో ఈ దగా దయాకర్ రావును తరిమి కొట్టేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ గెలుపుకై ఒక సైనికుల్లాగా పనిచేయాలని కోరారు.

## నిర్లక్ష్యానికి మారుపేరు విద్యా శాఖ

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు



**వరంగల్ వాయిస్ తొర్రూరు :** తొర్రూర్ మండలంలోని గుర్తూర్ మోడల్ స్కూల్ హస్టల్ ను వెంటనే ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యలయంలో డిప్యూటీ తహసీల్దార్ నర్సయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ దాదాపు విద్యా సంవత్సరం ప్రారంభమై 8నెలలు గడుస్తున్నా విద్యా శాఖ అధికారులు మొద్దు నిద్ర పోతున్నారన్నారు. దీంతో పాటు ఈ హస్టల్ లో సరైన సౌకర్యాలు కూడా లేవని తెలిపారు. జిల్లాలో చాలా మోడల్ స్కూల్ హస్టల్ల పరిస్థితి ఇలాగే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు రోజు వెళ్లి రావడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో విద్యా శాఖ అధికారులు మోడల్ స్కూల్ హస్టల్ల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అనడానికి ఇదే నిదర్శనమని విమర్శించారు. దీంతో పాటు హస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచకపోవడం వలన వారికి నాణ్యమైన భోజనం అందడం లేదన్నారు. కాబట్టి దీనిపై విద్యా శాఖ అధికారులు స్పదించి, గుర్తూర్ మోడల్ స్కూల్ హస్టల్ తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ తొర్రూర్ మండల నాయకులు ప్రసాద్, చరణ్, నవీన్, మహేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు




**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండలంలోని అప్పయ్య పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కు చెందిన వార్డు మెంబర్లు మడతలపాటి వీరన్న, బొంతల కుమారస్వామి, కమలాపురం రామారావు, బొంతల శ్రీనివాస్ లకు టీపీసీసీ సభ్యుడు భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ కండువా కప్పి పార్టలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలలోకి తీసుకెళ్లి నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ కాంగ్రెస్ గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలని పార్టీలో చేరిన వారికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసీ చల్లా చక్రపాణి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు చిందం రవి, మారపల్లి బుజ్జన్న, బాసని శంకర్, వైనాల కుమారస్వామి, హైదర్, నాగేశ్వరరావు, నిమ్మల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాటారం మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడిగా కొట్టే ప్రభాకర్



**వరంగల్ వాయిస్, కాటారం :** మండల కేంద్రానికి చెందిన కొట్టే ప్రభాకర్ ను కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడిగా నియమిస్తున్నట్టు మాజీ మంత్రి, ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే శ్రీధర్ బాబుకు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబుకు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజ బాపు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విజయానికి మంథని శాసనసభ నియోజకవర్గంలో శ్రీధర్ బాబు గెలుపునకు కృషి చేస్తానని కొట్టే ప్రభాకర్ అన్నారు.

## చంద్రబాబుపై కేసులు ఎత్తివేయాలి

**వరంగల్ వాయిస్, కాజీపేట :** బాపూజీ నగర్ రైల్వే క్వార్టర్స్ లో కాలమాల మహేందర్ ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు పైన అక్రమంగా పెట్టిన కేసులు ఎత్తివేయాలని, అలాగే ఆయన ఆరోగ్యం బాగుండాలని నల్ల పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి ఆర్షనపల్లి విద్యా సాగర్ రావు పాల్గొన్నారు. అనంతరం ఆర్షనపల్లి విద్యా సాగర్ రావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం చంద్రబాబు నాయుడిపై అక్రమంగా పెట్టిన కేసులు వల్ల దాదాపు 53రోజులుగా జైల్లో ఉంచిన విషయం విధితమే అన్నారు. అయితే గత కొన్ని రోజులుగా తన ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచించారన్నారు. అందుకు నల్ల పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ సీఎం జగన్, అతని ప్రభుత్వం చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులు అన్ని ఎత్తివేయాలని, లేదంటే తెలంగాణ తెలుగుదేశం పార్టీ తరఫున రాబోయే రోజుల్లో ఆందోళనలు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంటెస్ట్ కార్పొరేటర్ కాలమాల సరస్వతి, బర్ల యాకూబ్,హరి దాస్యం, సురేష్, శేషాద్రి,మహేష్, అంకిత,రాజ, సరోజ, తదితరులు పాల్గొన్నారు.

## బీసీల ఆత్మగౌరవ సభకు తరలిన బీజేపీ నాయకులు



**వరంగల్ వాయిస్, కాజీపేట :** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో మంగళవారం బీసీల ఆత్మగౌరవ సభ నిర్వహించింది. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి రావు పద్మ ఆదేశాల మేరకు బీజేపీ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు చిర్ర నర్సింగ్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ గర్జన బహిరంగ సభకు ప్రధాని మోడీ విచ్చేస్తున్న బీసీ గర్జనకు గౌడకులస్తులు 55మంది మీటింగ్‌కు తరలివెళ్ళారు.

## నామినేషన్ వేసిన సింగపురం ఇందిర



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** భారీగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీ స్టేషన్ ఘన్ పూర్ అసెంబ్లీ అభ్యర్థి సింగపురం ఇందిర మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సింగపురం ఇందిర నామినేషన్ వేశారు. అనంతరం శివాజీ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన మీటింగ్ కు ముఖ్యఅతిథిగా వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి ఉత్తమ్ రావు ధాల్వి, మాజీ పార్లమెంట్ సభ్యుడు సిరిసిల్ల రాజయ్య, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి శ్రీ కైలాస్ నేత కార్యక్రమాన్ని ఉద్దేశించి సింగపురం ఇందిర మాట్లాడుతూ ఈరోజు నిజంగా చాలా ఆనందంగా ఉందని, నా కుటుంబ సభ్యులు లాగా నన్ను భావించి నా నామినేషన్ దాఖలు కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజులలో కూడా ఇలాగే నన్ను ఆదరించాలని కోరారు. కేసీఆర్ ప్రభుత్వం గడచిన పది సంవత్సరాలలో దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు ఏ ఒక్క పథకం కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు.


## ఏఎన్ఎంపై చర్యలు తీసుకోవాలి

**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మండలంలోని అరిపిరాల గ్రామం సబ్ సెంటర్ పరిధిలోని అమర్ సింగ్ తండా దుబ్బ తండా గ్రామ పంచాయతీల ఏఎన్ఎం ఉమాదేవిపై చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామ ప్రజలు మంగళవారం జిల్లా కలెక్టర్ శశాంక, డీఎంహెచ్ఓ డాక్టర్ అంబరీషకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆయా గ్రామాల ప్రజలు మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా తండాల్లోని ప్రజలకు అందుబాటులో ఉండకుండా చిన్నపిల్లలకు గర్భిణీలకు టీకాలు వేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నందున ఆమెపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై పలుమార్లు మెడికల్ ఆఫీసర్ కు విన్నవించిన ఎలాంటి చర్యలు తీసుకోకపోగా మా పైనే సీరియస్ గా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి నియమించిన సిబ్బందిని అందుబాటులో ఉండాలని చెప్తే అధికారుల ఆదేశాలను తుంగలో తొక్కి సబ్ సెంటర్ కు సకాలంలో రాకుండా ఇష్టానుసారంగా వస్తూ అందుబాటులో ఉండడం లేదని ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య అవసరాల దృష్ట్యా తగు విచారణ జరిపించి అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు వెంకన్న, రమేష్, సురేష్, శోభన్ , రఘుపతి, బాలాజీ, వీరన్న, మోహన్, హపావత్ సురేష్, విజయ్ కుమార్ మరో 10మంది ఉన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న కేఆర్ నాగరాజు



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** నియోజకవర్గంలోని వర్ధన్నపేట మండలం ల్యాబర్థి గ్రామంలో మంగళవారం రోడ్ షోలో భాగంగా ల్యాబార్తి గ్రామ యువకులు అందరూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజుకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం డా. పెరుమాండ్ల రామకృష్ణతో కలిసి పాదయాత్రలో పాల్గొని ఊరిలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తర్వాత కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించి ఊరిలోని సెంటర్ లో అన్ని సమస్యలలు తెలుసుకొని రోడ్ షో లో నాగరాజు మాట్లాడుతూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రజలందరూ దీవిస్తున్నారని అన్నారు. ల్యాబార్థి గ్రామ పార్టీ అధ్యక్షుడు భాస్కర్ ను వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి నాగరాజు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజి రెడ్డి, సీనియర్ నాయకులు నరుకుడు వెంకటయ్య, జక్కీ శ్రీకాంత్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, ప్రజాప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సెల్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రామ్‌చరణ్‌కి మరో అరుదైన గౌరవం

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్‌కి మరో అరుదైన విశ్వవ్యాప్త గౌరవం లభించింది. ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలో అద్భుత నటన కనబర్చినందుకు గాను ప్రఖ్యాత అస్కార్స్ యాక్టర్స్ బ్రాంచ్‌లో చోటు కల్పిస్తున్నట్లు ది అకాడమి పేర్కొంది. ఈ మేరకు ఇన్‌స్టాలో ఓ పోస్టు పెట్టింది. దీంతో ఈ వార్త విన్న మెగా అభిమానులు పెద్దెత్తున్న సంబురాలు చేసుకుంటున్నారు. వారం రోజుల క్రితం విడుదల చేసిన రెండో జాబితాలో జూ. ఎన్టీఆర్‌కు స్థానం దక్కగా తాజాగా నిన్నటి లిస్టులో మెగాప వర్‌స్టార్ స్థానం దక్కించుకున్నారు. ఈసందర్భంగా 'ఎన్నో సినిమాల్లో వారికున్న ప్రత్యేకమైన నటనతో ప్రేక్షకులను రంజింపజేసి వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా వారి పాత్రలకు జీవం పోస్తున్నారంటూ' ది అకాడమి పోస్టు చేసింది. తాజాగా రామ్‌చరణ్ పేరు సామమాజిక మాధ్యమాల్లో బాగా వైరల్ అవుతూ ఉంది. తెలుగు వారికి, దేశానికి ఇది గర్వ కారణంగా ఉందంటూ యాష్ట్యాగ్‌ను ఆయన అభిమానులు ఎక్స్‌లో టాప్‌లో ట్రెండింగ్ చేస్తున్నారు. జూ.ఎన్టీర్,రామ్‌చరణ్‌కు ఆందులో చోటు కల్పించి ఆకాడమీ ప్రత్యేక గౌరవం దక్కించుకుందంటూ మరికొంత మంది అభిమానులు పోస్టులు పెడుతున్నారు. ఇదిలాఉండగా రామ్‌చరణ నెక్ట్స్ శంకర్ దర్వకత్వంలో గేమ్‌ఛేంజర్ సినిమా చేస్తుండగా కియారాఅద్వానీ , అంజలి, శ్రీకాంత్, సునీల్,నవీన్‌చంద్ర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం మొదటి పాటను దీపావళికి విడుదల చేమనున్నారు. ఇక ఎన్టీఆర్ కొరటాల శివ దర్శకత్వంలో దేవర సినిమా చేస్తుండగా బాలీవుడ్ శ్రీదేవి తనయ జాన్వీకపూర్ సౌత్ ఇండస్ట్రీలో అడుగు పెడుతున్నది.



# సలార్‌తో మరో మెట్టు ఎక్కబోతున్న జగ్గుబాయ్

టాలీవుడ్ ప్రేక్షకులతోపాటు వరల్డ్‌వైడ్‌గా ఉన్న పాన్ ఇండియా మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సినిమాల్లో టాప్‌లో ఉంటుంది 'సలార్'. ప్రభాస్ టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడు. ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదల చేసిన టీజర్‌లో గూస్‌బంప్స్ తెప్పించే విజువల్స్ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. కేజీఎఫ్ ఫేం ప్రశాంత్ నీల్ డైరెక్ట్ చేస్తున్న సలార్ రెండుపార్టులుగా రాబోతుండగా డిసెంబర్ 22 ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఇదిలా ఉంటే.. ఈ సినిమాలో జగపతిబాబు రాజమన్నార్ పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీ విడుదల దగ్గరపడుతున్న నేపథ్యంలో సలార్‌పై సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టాడు. ఈ మూవీ విడుదల అయ్యాక "సలార్‌తో పై మెట్టు ఎక్కబోతున్నాను" అంటూ జగపతిబాబు ట్వీట్ చేశాడు. దీంతో ఈ మూవీలో జగ్గుభాయ్ రోల్ ఎంత క్రూరంగా ఉంటుందా అని ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. సలార్ చిత్రంలో శృతిహాసన్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. మాలీవుడ్ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. సలార్‌లో పృథ్వీరాజ్ సుకుమార్ పోషిస్తున్న వరదరాజ మన్నార్ ది కింగ్ లుక్ ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది. హోంబలే ఫిలిమ్స్ బ్యానర్‌పై విజయ్ కిరగందూర్ తెరకెక్కిస్తున్న సలార్ తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో డిసెంబర్ 22 గ్రాండ్‌గా విడుదల కానుంది.

## 'దేవర'లో జాన్వీ కపూర్

# ఫస్ట్‌లుక్ విడుదల

ఎన్ టి రామారావు, కొరటాల శివ కాంబినేషన్‌లో వస్తున్న 'దేవర' సినిమా నుంచి జాన్వీకపూర్ లుక్ ఒకటి విడుదల చేశారు. ఈ సినిమాలో ఆమె తంగంగా కనిపించనుందని చెప్పారు. 'దేవర' సినిమాలో జాన్వీ కపూర్, ఎన్టీఆర్ పక్కన నటిస్తున్న సంగతి తెలిసిందే. అప్పట్లో శ్రీదేవి ఎలా కనపడేదో ఇప్పుడు ఆమె కుమార్తె అయిన జాన్వీ కపూర్ కూడా అలానే కనపడుతోందని నెటిజన్స్ అంటున్నారు. తల్లికి ఏమాత్రం తీసిపోకుండా కూతురు ఉందని అంటున్నారు.

ఇందులో సైఫ్ అలీ ఖాన్ విలన్‌గా కనిపించనున్నాడు. ఈ సినిమా ఏప్రిల్ 5న మొదటి పార్టు విడుదల అవుతుందని కూడా అధికారికంగా ప్రకటించిన సంగతి కూడా తెలిసిందే. కొరటాల శివ 'దేవర' కథని ఎన్టీఆర్ కి కరెక్టుగా సరిపోయేటట్టుగా రాసుకున్నాడు అని, ఇందులో ఎన్టీఆర్ విశ్వరూపం చూడొచ్చు అని కూడా యూనిట్ సభ్యులు అంటున్నారు. ఎన్టీఆర్ ఇందులో రెండు పాత్రల్లో కనపడ నున్నాడని తెలిసిందే. ఈ సినిమా కథ ఒక పార్టులో చెప్పే వీలుకాదని, అందుకని రెండు భాగాలుగా విడుదల చేస్తున్నట్టుగా చిత్ర నిర్వాహకులు ఇదివరకే ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సినిమాలో పోరాట సన్నివేశాలు అదిరిపోయేట్టు వచ్చాయని, దానికి విదేశీ సాంకేతిక నిపుణులను రప్పించి చేయించారు. అనిరుద్ రవిచందర్ దీనికి సంగీతాన్ని సమకూర్చాడు. అలాగే సాబు సిరిల్ ఈ సినిమాకి ప్రొడక్షన్ డిజైనర్ గా పని చేస్తున్నాడు.







# ఈ ఘటనతో తీవ్రంగా కలత చెందా : జారా పటేల్

నేషనల్ క్రష్ రష్మిక మందన్నాకు సంబంధించిన ఓ మార్ఫింగ్ వీడియో ప్రస్తుతం చిత్ర పరిశ్రమలో చర్చనీయాంశమవుతోంది. జారా పటేల్ అనే ఓ సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌కి సంబంధించిన వీడియోకి రష్మిక ముఖాన్ని మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో అదికాస్తా వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై పలువురు స్టార్స్ ఇప్పటికే మండిపడిన విషయం తెలిసిందే. బాలీవుడ్ బిగ్‌బీ అమితాబ్ బచ్చన్, టాలీవుడ్ స్టార్ హీరో నాగచైతన్య సహా పలువురు ఇప్పటికే రష్మికకు మద్దతుగా నిలిచారు. ఈ నేపథ్యంలో జారా పటేల్ కూడా మార్ఫింగ్ వీడియోపై స్పందించింది. ఈ వీడియో మార్ఫింగ్‌లో తన ప్రమేయం ఏమీ లేదని ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వెల్లడించింది. వీడియో చూసి తీవ్రంగా కలత చెందినట్లు చెప్పింది. 'అందరికీ హాయ్, నా శరీరాన్ని, ప్రముఖ బాలీవుడ్ నటి (రష్మికను ఉద్దేశిస్తూ) ముఖాన్ని ఉపయోగించి ఎవరో డీప్‌ఫేక్ వీడియోను రూపొందించినట్లు నా దృష్టికి వచ్చింది. డీప్‌ఫేక్ వీడియోతో నాకు ఎలాంటి ప్రమేయం లేదు. ఈ ఘటనతో నేను తీవ్రంగా కలత చెందాను. ఆందోళనకు గురయ్యా. భవిష్యత్తులో మహిళలు, ఆడపిల్లల భద్రత గురించి తలుచుకుంటే భయమేస్తోంది. సోషల్ మీడియాలో తమ ఫొటోలను పోస్ట్ చేసే విషయంలో మహిళలు ఒకటికి రెండు సార్లు ఆలోచించుకోవాలి. ఇంటర్నెట్‌లో కనిపించేది అంతా నిజం కాదు. నిజానిజాలేమిటో తెలుసుకొన్న తర్వాత నిర్ధారణకు వస్తే మంచిది' అంటూ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. జారా పటేల్ ఓ బ్రిటిష్-ఇండియన్ ఇన్‌ఫ్లూయెన్సర్. ఆమెకు ఇన్‌స్టాగ్రామ్‌లో 4.5 లక్షల మంది ఫాలోవర్స్ ఉన్నారు. ఇక సోషల్ మీడియాలో జారా ఎక్కువగా బోల్డ్ కంటెంట్‌ను షేర్ చేయడంలో గుర్తింపు పొందింది. ఆమె ఇన్‌స్టా బయో ప్రకారం.. జారా ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో డేటా ఇంజినీర్‌గా పనిచేస్తోంది. అదేవిధంగా తానో మానసిక ఆరోగ్య న్యాయవాది అని బయోలో పేర్కొంది. ఎక్కువగా తన ఫాలోవర్స్ కోసం అడల్ట్ కంటెంట్‌ను రూపొందించి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేస్తుంటుంది. ఈ క్రమంలో అక్టోబర్ 9వ తేదీన ఓ వీడియో పోస్ట్ చేసింది. ఆ వీడియోనే కొందరు రష్మిక ఫేస్‌తో మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. కొందరు ఆకతాయిలు ఫొటోను మార్ఫింగ్ చేసి ఓ అసభ్యకర వీడియోను సృష్టించారు. వీడియోలో రష్మిక బాగా ఎక్స్‌పోజింగ్ చేసినట్టు కనిపిస్తుంది. వీడియో చూసిన అభిమానులు ఒక్కసారిగా షాక్ అయ్యారు. రష్మిక ఏంటి.. ఇలా తయారైంది అంటూ మాట్లాడుకున్నారు. దీనిపై అనుమానం వచ్చిన కొందరు నెటిజన్లు.. అసలు నిజాన్ని బయటపెట్టారు. ఇది ఒరిజినల్ వీడియో జారా పటేల్ అనే ఓ సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌కి సంబంధించినదిగా తేల్చారు. ఆమె వీడియోని ఎవరో రష్మిక ఫేస్ తో అనుమానం రాకుండా మార్ఫింగ్ చేసి రిలీజ్ చేసినట్లు గుర్తించారు. దీంతో ఒరిజినల్ వీడియో, రష్మిక డీప్‌ఫేక్ మార్ఫింగ్ వీడియోను షేర్ చేస్తూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై బాలీవుడ్ బిగ్‌బీ అమితాబ్ బచ్చన్‌కూడా స్పందించారు. వీడియోపై సీరియస్ అయ్యారు. వెంటనే యాక్షన్ తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# అమరుల ఆశయ సాధనకు పోరాడదాం

## సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పిలుపు



**వరంగల్ వాయిస్, కురవి :** భూమికోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం సాగుతున్న విప్లవోద్యమంలో అసువులు బాసిన అమరవీరుల ఆశయాల సాధన కోసం పోరాడాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మండల వెంకన్న పిలుపునిచ్చారు. అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా సోమవారం మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంచరాయితండా గ్రామంలోని కామ్రేడ్ హచ్చన్న, స్తూపంపై సబ్ డివిజన్ కార్యదర్శి గుజ్జు దేవేందర్ జెండా ఎగరవేయడం జరిగింది. లింగన్న స్తూపం పైన న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎస్ కే బాబన్న జెండా ఆవిష్కరించారు. న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ నాయకులు సామ పాపయ్య అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మండల వెంకన్న మాట్లాడుతూ విప్లవోద్యమంలో నవంబర్ మాసంలోనే అనేక మంది వీరులు అమరులయ్యారు కనుక, ప్రతి సంవత్సరం ఒకటి నుంచి తొమ్మిది వరకు సంస్మరణ సభలను నిర్వహించు కుంటున్నామని తెలిపారు. వారి ఆశయం దున్నే వాడికి భూమి కావాలి, పీడిత రాజ్యం పోవాలంటే నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారానే సాధ్యమవుతుందని వారు అన్నారు. వారి ఆశయం కోసం ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి హలవత్ లింగన్న, పీడీఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్, అరుణోదయ జిల్లా అధ్యక్షుడు యాకన్న, ఐఎఫ్ టీయూ జిల్లా నాయకులు లచ్చిరాం, గ్రామ కార్యదర్శి రూప్ల, నాయకులు హాప్ల, హార్జ, కేస్లీ, నాయకులు తావు, వేంకన్న, బీక్రీ, కనికి, సక్కీ, లక్ష్మి, గాల్కి, అరుణోదయ కళాకారులు, నాయకులు, గ్రామవాసులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును వినియోగించుకోవాలి

## ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్ల



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఓటు హక్కును వినియోగించుకోవాలని ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్ల పిలుపునిచ్చారు. మంగళవారం స్వీప్ ఆధ్వర్యంలో హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో ఓటర్ క్యాంపెన్ లో భాగంగా వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రద్ధ శుక్లా విచ్చేసి మాట్లాడారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటర్ నమోదు శాతం పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అనంతరం వాలీబాల్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ ఆఫీసర్ ఎం.హరిప్రసాద్, హనుమకొండ డీవైఎస్ఓ గగులోతు అశోక్ కుమార్, కోచ్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# కేయూ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీగా ప్రొఫెసర్ పెదమల్ల శ్రీనివాసరావు



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీగా ప్రభుత్వ పాలన అలాగే మానవ వనరుల విభాగం ఆచార్యులు ప్రొఫెసర్ పెదమల్ల శ్రీనివాసరావును నియమిస్తూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ టి.శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ పెదమల్ల శ్రీనివాసరావును కలిసి బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కలకోట్ల సుమన్, ఫిజికల్ డైరెక్టర్ మట్టెడ కుమార్, ఎర్ర సుమన్, కేయూ నాయకులుప్రసాద్, జగదీష్ శుభాకాంక్షలు తెలిపారు.

# ఆర్టీసీని నిర్వీర్యం చేసిన కేసీఆర్



**వరంగల్ వాయిస్, నర్సంపేట :** ఆర్టీసీని నిర్వీర్యం చేసి కార్మికులకు వేతనాలు, అలవెన్స్ లు ఇవ్వలేని దుస్థితిలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నారని నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం నర్సంపేట ఆర్టీసీ డిపో ఉద్యోగులు దొంతి మాధవ రెడ్డికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారంతోపాటు వారికి రావలసిన అలవెన్స్ లన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పరిష్కరిస్తామన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని ఓ కమిటీని ఏర్పాటు చేసి దానికి సమయపాలన లేకుండా చేయడం వెనుక కుట్ర దాగి ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ ఉద్యోగులు అందరికంటే ఎక్కువగా నష్టపోయారన్నారు. ఈ రాష్ట్రం ఆర్టీసీ ఉద్యోగులకు రుణపడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు సామాజిక అంశాలపై అవగాహన



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దపెండ్యాల గ్రామంలో నగర కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు జాగృతి పోలీస్ కళాబృందం ప్రజలకు సామాజిక అంశాలపై జాగ్రత్తలు వివరించారు. చదువు, రోడ్డు ప్రమాదాలు, డయల్100, బాల్య వివాహాలు, బాలకార్మికులు, సీసీటీవీ కెమెరాలు,గుట్కా, గంజాయి, డ్రగ్స్ వల్ల యువకులు వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని, రాబోయే ఎన్నికల్లో ఎటువంటి గొడవలు పెట్టుకోవద్దన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని, తదితర సామాజిక అంశాలపై పాటల ద్వారా, సైబర్ క్రైమ్స్ నాటిక ద్వార ప్రదర్శన చేస్తు 1930 సైబర్ టోల్ నంబర్ గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ధర్మసాగర్ ఎస్సై డేవిడ్ రాజ్, ఏఎస్సై, గ్రామ సర్పంచ్ ఆకార పన్నమ్మ, కానిస్టేబుళ్లు, కళాబృందం ఇంచార్జి వసీ, నాగమణి సభ్యులు, హెచ్ కానిస్టేబుళ్లు విలియమ్, వెంకటేశ్వర్లు, పీసీ రత్నయ, శ్రీనివాస్, నారాయణ, చిరంజీవి, విక్రమ్రాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు

## వైఎస్ఆర్టీపీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్



**వరంగల్ వాయిస్, కాటారం:** భూపాలపల్లి, మంథని నియోజకవర్గాలలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థులను ఈ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని వైఎస్ఆర్టీపీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ అన్నారు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఈ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని కార్యకర్తలు పూర్తిస్థాయిలో కాంగ్రెస్ తో కలిసి పనిచేసి అత్యధిక మెజారిటీతో అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కేసీఆర్ అవినీతి పాలనను అంతం చేయాలని, ప్రజలు పడుతున్న ఇబ్బందుల నుంచి బయటికి రావాలని ఆకాంక్షించారు. నిరుద్యోగులు, రైతుల ఆత్మహత్యలు ఆగాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, సంతోష్, తిరుపతి రావు, కృష్ణ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లలో అభివృద్ధి చేసి చూపించాం



**వరంగల్ వాయిస్, నడికూడ :** పరకాల నియోజకవర్గంలోని నడికూడ మండలం రాయపర్తి గ్రామంలోని కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచిపలువురు నాయకులు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత 60ఏండ్ల కాలంలో చేసిందేమి లేదని, ఆనాడు ఆ పార్టీలు చేయని అభివృద్ధి, ప్రజలకు సంక్షేమ పథకాలు గడిచిన 10 ఏండ్ల కాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో చేశామని అన్నారు. పార్టీలో చేరిన వారిలో అల్లం శ్రీనివాస్ (కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు), రాసమల్ల కొమురయ్య (కాంగ్రెస్ మాజీ వార్డు మెంబర్ ), కోరేం శ్రీనివాస్ రెడ్డి (బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు), అల్లం సారయ్య(మాజీ మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు), కిన్నెర తిరుపతి (కాంగ్రెస్ పార్టీ యువత), మాచబోయిన రాంపండు, రామస్వామి, వీర్ల ఇస్తరి, ఓదెలు, చిదిరిక సాంబయ్య, అల్లం శివ, కుక్కల శివ , సంగెం పరమేష్ , కిన్నెర రాజు , వీర్ల శ్రీనివాస్ ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు , కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఒకసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వండి

## నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఒకసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వండని, అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామని 59వ డివిజన్ ప్రజా దీవెన యాత్రలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ప్రజాదీవెన యాత్రలో భాగంగా మంగళవారం హనుమకొండ 59వ డివిజన్ లో అల్లిపుర మెయిన్ రోడ్, ఎక్సైజ్ కాలనీ రోడ్ నంబర్-9, భవాని నగర్, ఇందిరా నగర్, స్నేహ నగర్ టెంపుల్ రోడ్ నంబర్ 12, వికాస్ నగర్, భవాని నగర్ సర్కిల్, శ్రీనివాస్ కాలని, సుమంగళి ఫంక్షన్ హాల్ మీదుగా సాగి తిరుమల బార్ జంక్షన్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటు వరంగల్ పశ్చిమలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికరారంలోకి వస్తుందన్నారు. ఏ అకాంక్షలతోనైతే సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందో, ఆ ఆకాంక్షలు నెరవేరక పోవడంతో ప్రజలు బీఆర్ఎస్ పార్టీని గద్దె దించుతున్నారని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామన్నారు. వరంగల్ పశ్చిమ ప్రజలు ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ పాలనతో విసుగు చెందారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పి.రవి కిరణ్, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, లైబ్రరీ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, మాజీ కార్పొరేటర్లు తోట ఏ.నాగరాజు, జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డి నేటర్ కేతిడి దీపక్ రెడ్డి, మహమ్మద్ మజ్హర్, జిల్లా మహిళా చైర్మన్ బంక సరళ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, నాయిని లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com